ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 25, జనవరి, 2015

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచంలోనే ఎన్నో దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచి, విజయవంతమైన గణతంత్ర రాజ్యంగా ముందుకు పోతున్నదని అన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల భాగస్వామ్యంలోనే పరిపాలన సాగిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని తాము భావిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడే విషయంలో అందరూ కంకణ బద్ధులై పనిచేయాలన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం